క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



నర్సంపేట: పట్టణంలోని పాకాల మహిళా బ్యాంకు పాలకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించింది. తొలుత ఎమ్మెల్యేకు పాలకవర్గం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపింది. కార్యక్రమంలో బ్యాంకు అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి, కార్యదర్శి ఇమ్మడి పద్మ, పాలకవర్గ సభ్యులు గొర్రె రాధ, శ్రీదేవి, వనజ. కీసరి విజయ, అకౌంటెంట్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

అభినందన

నెక్కొండ: నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని ఎస్ఎస్‌యూవి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో నాయకులు కలిసి అభినందించారు. తొలుత ఎమ్మెల్యేకు శ్రీకాంత్, నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడారు. దొంతి గెలుపుతో నియోజకవర్గం అభివృద్ధి దిశగా సాగనుందని చెప్పారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు భూక్య శరత్‌నాయక్, నాయకులు తేజావత్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ



రాయపర్తి: మండలంలోని రాగన్నగూడెం సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్‌రెడ్డిని అతడి తండ్రి నర్సింహారెడ్డి ఇటీవల చనిపోయిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మంగళవారం పరామర్శించారు. అనంతరం నర్సింహారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, నాయకులు నిరంజన్‌రెడ్డి, నంగునూరి అశోక్, సరికొండ కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, కిషన్, బండి కుమార్, ఓరుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులు ప్రారంభం



నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలలో చేపట్టిన ఉపాధి హామీ పనులను సర్పంచ్ గొడిశాల మమత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. ఉపాధి హామీ పనిలో భాగంగా నాగపూరి సారయ్య ఇంటి నుంచి లింగాపురం రోడ్డు వరకు ఫార్మేషన్ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జానకి, పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

'సునామీ' ప్రచార కార్యదర్శిగా యాకేందర్



తొర్రూరు రూరల్: అఖిల భారత అత్యంత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పంజాల యాకేందర్‌గౌడ్‌ను నియమించినట్లు పార్టీ జాతీయ అధ్యక్షుడు చీకటి భూపాల్‌గౌడ్ మంగళవారం తెలిపాడు.

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



పెద్దవంగర: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల హెచ్ఎం అర్రోజు విజయ్‌కుమార్ పదోన్నతిపై బదిలీ కాగా మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఆయనను సత్కరించింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, పాషా, అంజయ్య, అలీ, యాకయ్య, విజయ్‌కుమార్, వెంకన్న, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఖోఖోలో రాష్ట్రస్థాయికి బొల్లికుంట విద్యార్థిని

మామునూరు: ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు వరంగల్ ఉమ్మడి జిల్లా నుంచి బొల్లికుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని బొజ్జం అక్షయ ఎంపికైంది. మంగళవారం పాఠశాలలో అక్షయకు హెచ్ఎం పిండి ఆనందబాబు, తదితరులు మెమొంటోను అందజేసి అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు కరువు

పర్వతగిరి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు కరువయ్యారు. మండలంలో 34 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉండగా అందులో 11 పాఠశాలల్లో విద్యార్థులు లేని పరిస్థితి నెలకొంది. అడ్డబాటతండా, చాంప్లాతండా, చెరువుకొమ్ముతండా, ఈదులగడ్డతండా, గోరుగుట్టతండా, గుగులోతుతండా, హరిజనవాడ, జగ్గుతండా, రావూరు, సీత్యాతండా, శివగానితండాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు ఒక్కో ఉపాధ్యాయుడు పని చేస్తున్నారు. ఆయా పాఠశాలలు విద్యార్థులు లేక జీరో స్కూళ్లుగా నమోదయ్యాయి. జీరో స్కూళ్లపై పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా జీరో పాఠశాలల్లో విద్యార్థులు చేరేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



జీరో స్కూల్‌గా నమోదైన రావూరు పాఠశాల

విద్యావ్యవస్థపై శ్రద్ధ పెట్టాలి



విద్యావ్యవస్థపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలి. పాఠశాలలను క్లస్టర్ వారీగా ఏర్పాటు చేసి విద్యార్థుల సంఖ్యకు సమానంగా ఉపాధ్యాయుల సంఖ్య ఉండేలా చూడాలి.

–జంగిలి భాస్కర్, తురుకల సోమారం

వారం రోజుల్లో ప్రక్షాళన



మండలంలో జీరో స్కూళ్లను గుర్తించి వారం రోజుల్లో ప్రక్షాళన చేపడతాం. ఎంఈఓగా నాలుగు మండలాలను కేటాయించిన నేపథ్యంలో పని భారం ఎక్కువైంది. దాంతో ప్రక్షాళన ఆలస్యం అవుతుంది. మండలంలో 11 పాఠశాలలు జీరో స్కూళ్లుగా నమోదైన విషయం వాస్తవమే. త్వరలో కార్యాచరణ చేపడతాం.

–చదువుల సత్యనారాయణ, ఇన్‌చార్జ్ ఎంఈఓ

రాజశ్రీ కోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

● కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రాజన్న

సంగెం: రాజశ్రీ కోళ్ల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం సంపాదించడం ద్వారా రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ప్రోగాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న తెలిపారు. మండలంలోని గవిచర్లలోని 50 మంది ఎస్సీ సామాజికవర్గానికి చెందిన రైతులకు పెరటిలో పెంచుకునే రాజశ్రీ కోళ్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత రైతులు ఎక్కువగా పిండి పదార్థాలు తీసుకోవడం వల్ల ప్రోటీన్ల లోపం ఎక్కువగా ఉంటున్నదని చెప్పారు. గర్భిణులకు అవసరమైన ప్రోటీన్లు లభించకపోవడంతో పిల్లలు తక్కువ బరువుతో ఎనీమియా సమస్యతో జన్మిస్తున్నారని తెలిపారు. రాజశ్రీ కోళ్ల మాంసంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. రాజశ్రీ కోడి పిల్లలను 6 వారాల తర్వాత రైతులకు ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. రాజశ్రీ కోళ్ల పెంపకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శశాంక్, డాక్టర్ గణేష్, డాక్టర్ రాజు రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజన్న

దుప్పట్ల పంపిణీ



చెన్నారావుపేట: మండలంలోని భగవాన్‌తండా ప్రజలకు సూరుపల్లి గ్రామానికి చెందిన సమాజ సేవకుడు లక్ష్మీనర్సయ్య అందించిన దుప్పట్లను ఎస్సై శ్రీనివాస్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లక్ష్మీనర్సయ్య సమాజసేవలో భాగంగా గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

చెన్నారావుపేట: మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ హాస్టల్‌లో మహిళా ఏఎన్ఎం పోస్టుకు అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈఓ రత్నమాల తెలిపారు. ఆమె విలేకరులతో మంగళవారం మాట్లాడారు. ఇంటర్ ఉత్తీర్ణులై ఏఎన్ఎం ట్రెయినింగ్ సర్టిఫికెట్ కలిగిన 18 నుంచి 45 ఏళ్ల వరకు వయస్సున్న మహిళలు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుదార్లు మండల వాసులై ఉండాలని, ఈనెల 24 వరకు అమీనాబాద్ స్కూల్ హాస్టల్‌లోని కేర్ టేకర్‌కు దరఖాస్తు అందజేయాలని సూచించారు. ఇతర వివరాల కోసం సెల్ నంబర్ 9705606134, 7702093233ల్లో సంప్రదించాలని కోరారు.

ఫార్మసీ విద్యార్థులకు శిక్షణ ప్రారంభం



మట్లాడుతున్న మార్క్ లూయిస్ హార్న్

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫార్మసీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన రెండ్రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ప్రాబ్లమ్ సాల్వింగ్ అండ్ ఇంటర్‌పర్సనల్ రిలేషన్‌షిప్ స్కిల్స్' అంశంపై మార్క్ లూయిస్ హార్న్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, టాస్క్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మనీశ్, విభాగాధిపతులు రవి, నాగరాజు పాల్గొన్నారు.

5వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష

రాయపర్తి: సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించనున్నట్లు స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరానికి గాను 2024 ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు జనవరి 6 వరకు రూ.100 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎంపీడీఓగా బాధ్యతల స్వీకరణ

సంగెం: డిప్యూటేషన్‌పై దామెర ఎంపీడీఓగా వెళ్లిన రవీందర్ సంగెం ఎంపీడీఓగా మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 25 నుంచి దామెర ఎంపీడీఓగా ఉన్న వెంకటేశ్వర్‌రావు డిప్యూటేషన్‌పై సంగెం ఎంపీడీఓగా విధులు నిర్వహించారు. జూన్ 7న రవీందర్‌ను సంగెం ఎంపీడీఓగా బదిలీ చేస్తూ డిప్యూటేషన్‌పై దామెరలో పని చేయాలని సూచించడంతో ఆయన అక్కడే విధులు నిర్వహించారు. మ్యూచువల్‌గా సంగెం, దామెర ఎంపీడీఓలు ఎవరి స్థానంలోకి వారు ఎంపీడీఓలుగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ కళావతిని ఎంపీడీఓ రవీందర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎంపీడీఓకు కార్యాలయ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంపీఓ కొమురయ్య, సీనియర్ అసిస్టెంట్ ఓంప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు చేపడుతున్న ఎంపీడీఓ రవీందర్

పశుమిత్రలకు వేతనాలు అందించాలి

తొర్రూరు: పశుమిత్రలకు కనీస వేతనాలు అందించాలని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు నజియాబేగం, ప్రధాన కార్యదర్శి కొంగరి గంగులు కోరారు. పశు మిత్రల సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పశుమిత్రలు కొత్త రజిని, శ్రావణి, సరళ, మంజుల, స్వప్న, అనిత, సంధ్యారాణి, రజిత పాల్గొన్నారు.

యువత సన్మార్గంలో పయనించాలి



యువకులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

దామెర: యువత సన్మార్గంలో పయనించి తమ భవిశ్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎస్సై కొంక అశోక్ సూచించారు. మండలంలోని ల్యాదెళ్ల, సింగరాజుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో మంగళవారం యువకులకు మంచి నడవడికపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం, గుట్కా, జూదం వంటి వ్యసనాల భారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పేర్కొన్నారు. అనవసరమైన గొడవల్లో తలదూర్చి కేసుల పాలుకాద్దని అన్నారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో యువత ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఆయన వెంట ఏఎస్సైలు రాజు, సిద్ధయ్య, గ్రామస్తులు, సిబ్బంది, యువలకు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేస్తాం



ఖిలా వరంగల్: ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడి వరంగల్–ఖమ్మం రహదా రిపై శంభునిపేట నాగమయ్య కమాన్ వద్ద స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డును ఏ ర్పాటు చేస్తామని వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. తరుచూ వాహన ప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా వాహనచోదకులు ఓవర్ స్పీడ్ డ్రైవ్ వల్లనే ప్రమాదాల సంభవిస్తున్నాయని చెప్పారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీటుబెల్ట్ ధరించి ప్రయాణించాలని ఆయన సూచించారు.

కక్ష సాధింపు చర్యలు ఉండవు

● వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

హన్మకొండ: తాను ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడనని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు స్పష్టం చేశారు. మంగళవారం హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి, నిర్బంధాలు కొనసాగించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇలాంటివి ఉండవన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇంకా అధికారంలో ఉన్నట్లు కనీస జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వెనుక అనేక ప్రయోజనాలున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గురుమూర్తి శివకుమార్, జలగం అనిత, తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కేయూలోని సమస్యలు పరిష్కరించాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కేయూ ఆల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ బాధ్యులు మంగళవారం హనుమకొండలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి విన్నవించారు. ఇటీవలనే ఎమ్మెల్యేగా ఎన్నికైన నాగరాజును అసోసియేషన్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేయూ ఆల్‌మాల స్టూడెంట్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్లు వరలక్ష్మి, సమ్మయ్య, కరుణాకర్, సదాశివ, తదితరులు పాల్గొన్నారు.



హన్మకొండ: కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

మడికొండ: వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును హనుమకొండ సుబేదారిలోని తన నివాసంలో మడికొండకు చెందిన బుర్ర శ్రీధర్, కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్, శంకర్, నాగరాజు, గోపి, నవీన్‌యాదవ్, చంద్రమౌళి, రాజేందర్, రాజ్‌కుమార్, మానుపాటి రాజు, స్థానిక నాయకులు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువతో సన్మానించారు. గత ప్రభుత్వం గ్రామంలో అభివృద్ధి పనులను విస్మరించిదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పనులను పూర్తి చేయాలని కోరారు.

రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించండి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని రిటైర్డ్ నాన్‌టీచింగ్ ఉద్యోగ సంఘం బాధ్యులు మంగళవారం వీసీ రమేష్‌ను కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా పీఆర్‌సీకి సంబంధించిన ఇన్‌స్టాల్‌మెంట్స్ చెల్లించాలని, డీఏ ఏరియర్స్‌ను ఇవ్వాలని, గ్రాట్యూటీ డిఫరెన్స్ అ మౌంట్ కొందరి ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటిని వెంటనే చెల్లించాలని వీసీకి విన్నవించారు. అలాగే ఈనెల 20న కేయూలోని కామర్స్ అండ్ బిజినెస్‌మేనేజ్‌మెంటు కళాశాల సెమినార్‌లో నాన్‌టీచింగ్ ఉద్యోగుల సర్వసభ్యసమావేశంను నిర్వహిస్తున్నామన్నారు. వీసీని కలిసిన వారిలో ఆ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎస్.సంజీవరావు, డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు, బాధ్యులు జి చంద్రమౌళి, ఎస్ఎస్ఆర్ మూర్తి, లక్ష్మారెడ్డి, ఎండీ.అమీన్, నరసింహామూర్తి, అక్తర్ ఉన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు కలిసిన సమయంలో అక్కడే రిజిస్ట్రార్ శ్రీని వాస్‌రావు, కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య ఉన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేక పూజలు



నర్సంపేట: పూజ చేస్తున్న అయ్యప్ప భక్తులు



పర్వతగిరి: అగ్నిగుండం వద్ద అయ్యప్పస్వాములు

నర్సంపేట: పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్‌గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజా మహోత్సవం, అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. అర్చకులు అయ్యప్పస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వజినపల్లి వెంకటేశ్వర్లు శారద గుప్తా, శింగిరికొండ సత్యప్రసాద్ అరుణాదేవి, నికిత నిహారిక, గుడికందుల వినయ్ చందన, హయాన్సు, బండారి నిఖిత సాయి, శ్రీదేవి, సిద్దార్థ నితిన్ నాయక్, రాధాకృష్ణ అయ్యప్ప స్వాములు, భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం ఆలయ చైర్మన్ మాధవ శంకర్ గుప్తా మాట్లాడారు. ఈనెల 23, 25 తేదీల్లో జరిగే దివ్య పడిపూజకు మాలదార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. అలాగే 26 నుంచి 29 వరకు మన ఊరు బొడ్రాయి శ్రీశ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో ద్వితీయ మహా కుంభాభిషేకానికి వచ్చే భక్తులు రూ.1,251లు చెల్లించి రాగి కలశం, వస్త్రాలు, నైవేద్యం స్వీకరించాలని కోరారు. పన్నెండేళ్లకోసారి వచ్చే మహా కుంభాభిషేకాన్ని భక్తులు వినియోగించుకొని స్వామి వారికి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, రవీందర్, శ్రీరాం ఈశ్వరయ్య, చింతల కమలాకర్‌రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, దొడ్డ వేణు, మల్యాల రాజు, శింగిరికొండ వేణుగోపాల్, బాబురావు, చిలువేరు వెంకట్రాజం సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ

పర్వతగిరి: మండలంలోని చింతనెక్కొండ గ్రామంలో రాంబాబుశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ నిర్వహించారు. ముద్రబోయిన సంధ్య యాదగిరి పడిపూజ నిర్వహించగా అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ సంజీవ నంబూద్రి గురుస్వామి పూజలు చేశారు. ఈ సందర్భంగా అభిషేకం, నగర సంకీర్తన, అన్నదానం, అగ్ని గుండం, తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీ ట్రాక్టర్‌తో ప్రైవేట్ పనులు

● సర్పంచ్ కొడుకు తీరుపై విమర్శలు

సంగెం: మండలంలోని బీకోజీనాయక్ తండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో ప్రైవేట్ పనులు చేస్తుండడంతో సర్పంచ్ బానోత్ విద్యారాణి కొడుకు వంశీ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వంశీ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సొంత పనులకు వాడుకోవడంతోపాటు వ్యాపారం సైతం చేస్తున్నట్లు తండావాసులు వ్యాఖ్యానిస్తున్నారు. వాటర్ ట్యాంకర్‌ను ఇతర అవసరాలకు వాడుకుంటు వచ్చిన డబ్బులు గ్రామ పంచాయతీకి జమ చేయడం లేదని తెలుస్తోంది. అంతేకాకుండా మంగళవారం తండాలోని ఓ రైతుకు చెందిన పత్తిని మార్కెట్‌కు తరలించడం వివాదాస్పదంగా మారింది. కొత్తగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టిన దగ్గర నుంచి సిమెంట్, మెటీరియల్ తరలింపు, ఇతర పనులు జీపీ ట్రాక్టర్‌తో నిర్వహిస్తుండడంతో తండావాసులు మండిపడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి స్వప్నను «సాక్షి» వివరణ కోరగా తనకు తెలియకుండానే జీపీ ట్రాక్టర్‌లో ప్రైవేట్ వ్యక్తికి చెందిన పత్తి మార్కెట్‌కు తరలించారని తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు.

సఖి కేంద్రాలతో మహిళలకు రక్షణ

వర్ధన్నపేట: సఖి కేంద్రాలతో మహిళలకు రక్షణ లభిస్తుందని కౌన్సెలర్ నిర్మలాదేవి తెలిపారు. మండలంలోని ల్యాబర్తి, దమ్మన్నపేట గ్రామాల్లో వీఓ గ్రూపులకు సఖి కేంద్రం సేవలు, మహిళల రక్షణ చట్టాలపై మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటైన నిర్భయ, గృహ హింస నిరోధక, తదితర చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళలు, బాలికలు అనేక హింసలకు గురవుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. వేధింపులు ఎదుర్కొనే మహిళలకు రక్షణ కల్పించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖీ కేంద్రాలను ఏర్పాటు చేశాయని చెప్పారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలు, బాలికలు హెల్ప్‌లైన్ 181కు ఫోన్ చేస్తే తక్షణ సాయం అందుతుందన్నారు. బాధితులు సఖి కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని కోరారు. సమావేశాల్లో వీఓఏలు స్వరూప, వనిత, తదితరులు పాల్గొన్నారు.



ల్యాబర్తిలో మాట్లాడుతున్న నిర్మలాదేవి

అభివృద్ధి పనులపై దృష్టి సారించండి

వరంగల్ అర్బన్ : డివిజన్లలో అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాకు కార్పొరేటర్లు కోరారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను తూర్పు నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికలు పూర్తయినా పనులు మొదలు కాలేదని పేర్కొన్నారు. స్మార్ట్‌సిటీ, సీఎం, జనరల్ ఫండ్, సీడీఎఫ్ తదితర నిధులకు మంజూరైన పనులను, టెండర్లు పూర్తయిన పనులకు అగ్రిమెంట్లు చేయాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్లు మరుపల్లి రవి, దిడ్డి కుమారస్వామి, స్వర్ణలత, కవిత. పద్మ, అరుణ, కుమార్ ఉన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్లు

'ఫిజియో' సేవలు ఉచితం



ఐనవోలు: ఫిజియోథెరపీ అవసరం ఉన్న విద్యార్థులు మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో ఉన్న ఎంఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ సెంటర్‌లో ప్రతి మంగళవారం ఉచితంగా పొందాలని కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి(సీఎంఓ) రాధ కోరారు. ఉదయం 9 గంటలకు ఫిజియోథెరపీ సేవలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో మంగళవారం ఫిజియోథెరపీ సెంటర్‌ను ఆమె ప్రారంభించారు. ఫిజియో సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎంలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, బీమళ్ల సారయ్య, సునీత, ఫిజియోథెరపీ డాక్టర్ ఆర్.మమత, ఐఈఆర్‌పీ భవన్‌కుమార్, వసంత, సీఆర్‌పీ రేవతి తదితరులు పాల్గొన్నారు.